ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాలు

● ఎమ్మెల్యే రాజేశ్‌రెడ్డి

చెక్కులను అందజేస్తున్న ఎమ్మెల్యే రాజేశ్‌రెడ్డి

బిజినేపల్లి/తిమ్మాజిపేట, నవంబర్ 23: అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుతాయని, అధైర్యపడొద్దని ఎమ్మెల్యే రాజేశ్‌రెడ్డి అన్నారు. శనివారం బిజినేపల్లి రైతు వేదికలో కల్యాణలక్ష్మి, షాదీముబారక్, సీఎం రిలీఫ్‌ఫండ్ చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. తిమ్మాజిపేట మారేపల్లి గ్రామంలో గత ఆదివారం మంటలలో పత్తి కాలిపోవడంతో శనివారం నాగర్‌కర్నూల్ ఎమ్మెల్యే రాజేశ్‌రెడ్డి ఘటన స్థలాన్ని సందర్శించి, రైతు మల్లయ్యను పరామర్శించి వివరాలను అడిగి తెలుసుకున్నారు. తాను కష్టపడి పండించిన 30 క్వింటాళ్ల పత్తి కండ్ల ముందే పూర్తిగా కాలిపోయిందని రైతు కన్నీళ్లపర్యంతమయ్యారు. తనను ఆ దుకోవాలని విజ్ఞప్తి చేశారు. దీనిపై ఎమ్మెల్యే స్థానిక తాసీల్దార్‌తో ఫోన్‌లో మాట్లాడి జరిగిన నష్టాన్ని అంచనవేసి, నివేదిక రూపొందించాలని, కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి ప్రభుత్వం నుంచి సాయం అందేలా కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో నాయకులు తిరుపతయ్య, వెంకటస్వామి, గోవిందు, వాల్య, శేఖర్, అమృత్‌రెడ్డి పాల్గొన్నారు.

నాణ్యమైన భోజనం అందించాలి

● కలెక్టర్ సంతోష్

సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ సంతోష్

నాగర్‌కర్నూల్, నవంబర్ 23 : గురుకుల పాఠశాలల్లో కచ్చితమైన మెనూ పాటించి నాణ్యమైన భోజనాన్ని విద్యార్థులకు అందించాలని కలెక్టర్ సంతోష్ ఆదేశించారు. శనివారం నాగర్‌కర్నూల్ పట్టణంలోని ఉయ్యలవాడ బీసీ బాలికల గురుకుల పాఠశాలను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యార్థుల కు వండి పెడుతున్న భోజనం నాణ్యతను గు రించి తెలుసుకున్నారు. మెనూ ప్రకారం భోజనాన్ని అందిస్తున్నారా లేదా అనే విషయాలను విద్యార్థులతో కలెక్టర్ మాట్లాడి తెలుసుకొన్నా రు. అనంతరం పాఠశాల స్టోర్ రూమ్‌ను పరిశీలించి పరిశుభ్రంగా ఉంచుకోవాలని సిబ్బందికి సూచించారు. అదేవిధంగా విద్యార్థులు నిద్రిస్తు న్న డార్మెంటరీ హాల్‌ను సందర్శించి వసతులను పరిశీలించారు. ఈ సందర్భంగా విద్యార్థులు తమ సమస్యలను కలెక్టర్‌కు దృష్టికి తెచ్చారు. విద్యార్థులు అనారోగ్యానికి గురకకుండా చర్యలు తీసుకోవాలన్నారు. గురుకులాల్లో బాధ్యత గల ఫుడ్ సూపర్‌వైజర్, విద్యార్థుల మెస్ కమిటీ ఏర్పాటు చేయాలని ఆదేశించారు. పిల్లలకు వండిపెట్టే బియ్యం, కూరగాయలు, ఇతర ఆహార పదార్థాల నాణ్యతను కలెక్టర్ పరిశీలించారు. ఆహార పదార్థాలు వచ్చినప్పుడు మెస్ కమిటీ సభ్యుల సంతకాలు రిజిస్టర్‌లో తీసుకోవాలన్నారు. పిల్లలకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం పెట్టాలని, ప్లేట్లు, చేతులు శుభ్రంగా సుబ్బుతో కడుక్కునే విధంగా సిబ్బంది పర్యవేక్షణ చేయాలని సూచించారు.

నాణ్యత విషయంలో రాజీ పడొద్దు

జిల్లాలోని అన్ని వసతి గృహాల విద్యార్థులకు నాణ్యతతో కూడిన భోజనాన్ని అందించేందుకు చర్యలు తీసుకోవాలని, ఆహారం విషయంలో ఎలాంటి అశ్రద్ధ తగదని కలెక్టర్ సంతోష్ అధికారులను ఆదేశించారు. శనివారం కలెక్టరేట్‌లో గురుకులాలు, సంక్షేమ హాస్టళ్ల నిర్వాహణపై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. హాస్టళ్లు, గురుకులాలు, అంగన్‌వాడీల్లోనూ నాణ్యత విషయంలో రాజీ పడొద్దని, బియ్యాన్ని పరిశీలించిన తర్వాతే తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. వంట వారు బియ్యాన్ని పరిశుభ్రంగా కడిగి వంటచేసి పెట్టాలని, ఎప్పటికప్పుడు తాజా కూరగాయలు ఉండేటట్లు చూసుకోవాలన్నారు. హాస్టళ్లు, గురుకులాలు, అంగన్‌వాడీల పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ఆర్డీవోలు, తాసీల్దార్లు, ఎంపీడీవోలు పర్యవేక్షించాలన్నారు.

సమగ్ర సర్వేను పూర్తి చేయాలి

జిల్లాలోని మున్సిపాలిటీలు, గ్రామాల్లో చేపడుతున్న ఇంటింటి సమగ్ర సర్వేను త్వరగా పూర్తి చేయాలని కలెక్టర్ సంతోష్ అధికారులను ఆదేశించారు. వరిధాన్యం, పత్తి కొనుగోళ్లు, సమగ్ర కుటుంబ సర్వేపై ఆర్డీవోలు, తాసీల్దార్లు, ఎంపీడీవోలతో గూగుల్ మీట్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఎంత ధాన్యం, పత్తి కొనుగోలు చేశారనే విషయాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. కేంద్రాల్లో అవసరమైన టార్పాలిన్, ప్యాడీ క్లినర్స్, డిజిటల్ మెకోమీటర్ తదితర అవసరాలపై చర్చించారు. కేంద్రాల వద్ద ఎలాంటి సమస్యలు లేకుండా చూసుకోవాలన్నారు. సర్వే పూర్తయిన తర్వాత సమగ్రవివరాల డాటా ఎంట్రీని ఆపరేటర్లతో చేయించాలన్నారు. సమావేశంలో అదనపు కలెక్టర్లు, సీతారామారావు, దేవసహాయం పాల్గొన్నారు.

లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలి

● జిల్లా జడ్జి రాజేశ్‌బాబు

సమన్వయ సమావేశంలో మాట్లాడుతున్న జడ్జి రాజేశ్‌బాబు

నాగర్‌కర్నూల్, నవంబర్ 23 : డిసెంబర్ 14వ తేదీన నిర్వహించే లోక్ అదాలత్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా జడ్జి రాజేశ్‌బాబు సూచించారు. రాష్ట్ర హైకోర్టు ఆదేశానుసారం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ నాగర్‌కర్నూల్ ఆధ్వర్యంలో కోర్టు ఆవరణలో పోలీసులు, న్యాయవాదులు, సఖి, ఎక్సైజ్ ఇతర అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించారు. కక్షిదారులు తాము రాజీ అవదలుచుకున్న భూతగాదా కేసులు, మోటార్ ప్రమాద కేసులు, మెయింటనెన్స్ కేసులు, బ్యాంకు కేసులు, పీటీ కేసులను పరిష్కరించుకోవచ్చన్నారు. అదేవిధంగా జిల్లా కేంద్రంలో ఉచిత న్యాయ సేవ, సలహాలకో సం టోల్‌ఫ్రీ నెంబర్ 15100 పోస్టర్‌ను జడ్జి ఆవిష్కరించారు. ఈ టోల్ ఫ్రీ నెంబర్ ద్వారా 24 రకాల న్యాయ సేవలను ఉపయోగించుకోవచ్చని సూచించారు. న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి జడ్జి సబిత మాట్లాడుతూ ఈ టోల్‌ఫ్రీ నెంబర్ ద్వారా పేదలకు, ఆర్థిక స్తోమత లేని వారు ఉపయోగించుకొని లబ్ధి పొందేందుకు మంచి అవకాశమన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ జడ్జి మౌనిక, రెండో అదనపు జడ్జి శ్రీనిధి, న్యాయ శాఖ ఉద్యోగులు పాల్గొన్నారు.

ఓటర్ నమోదులో తప్పులకు అవకాశమివ్వొద్దు

● రాష్ట్ర డిప్యూటీ సీఈవో శ్రీహరి

బీఎల్‌వోలతో మాట్లాడుతున్న తెలంగాణ డిప్యూటీ సీఈవో శ్రీహరి

కల్వకుర్తిరూరల్, నవంబర్ 23 : 18 సంవత్సరాలు నిండిన యువతీ యువకుల ఓటర్ల నమోదు ప్రక్రియలో తప్పులకు అవకాశమివ్వకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని తెలంగాణ రాష్ట్ర డిప్యూటీ సీఈవో శ్రీహరి సూచించారు. శనివారం కల్వకుర్తి పట్టణానికి చేరుకున్న డిప్యూటీ సీఈవో శ్రీహరికి కల్వకుర్తి ఆర్డీవో శ్రీను, తాసీల్దార్ ఇబ్రహీంలు ఘన స్వాగతం పలికారు. కల్వకుర్తిలో ఓటర్ల నమోదు స్పెషల్ కాంపెయినింగ్‌డేను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా నమోదు ప్రక్రియకు సంబంధించి బీఎల్‌వోలకు, అధికారుల కు పలు సూచనలు చేశారు. అనంతరం నియోజకవర్గంలోని ఆయా మండలాల రెవెన్యూ కార్యాలయాల్లో సమీక్షా సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో ఆయా మండలాల తాసీల్దార్లు, ఎలక్షన్ డీటీలు ఉన్నారు.

మద్యం లారీలకు రక్షణ కల్పించాలి

స్టాక్‌పాయింట్ వద్ద ధర్నా చేస్తున్న లారీ యజమానులు

తిమ్మాజిపేట, నవంబర్ 23 : మద్యం లారీలకు రక్షణ కల్పించాలని మద్యం లారీ యజమానులు డిమాండ్ చేశారు. శనివారం నాగర్‌కర్నూల్ జిల్లా తిమ్మాజిపేట లోని టీజీబీసీఎల్ స్టాక్ పాయింట్ వద్ద వారు ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ఇటీవల కాలంలో లారీల నుంచి మద్యం చోరీకి గురవుతున్నదని వాపోయారు. దీంతో పోయిన మద్యం విలువ మేము చేతి నుంచి చెల్లించాల్సి వస్తుందని, అందుకే స్టాక్ పాయింట్ అధికారులు మద్యం లారీలకు రక్షణ కల్పించాలన్నారు. పలు దఫాలుగా చర్చలు నిర్వహించినా ఫలితం లభించకపోవడంతో ఈ విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకుపోయి పరిష్కారానికి కృషి చేస్తామని స్టాక్ పాయింట్ అధికారులు తెలిపారు.

బీసీలకు 50 శాతం కేటాయించాలి

బల్మూరు, నవంబర్ 23 : రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 50శాతం రిజర్వేషన్ కేటాయించాలని శనివారం బీసీ సంఘం నాయకులు నాగశేషు, వెంకటయ్య, కృష్ణయ్య, శ్రీనులు కోరారు. గత ఎన్నికల సమయంలో రేవంత్‌రెడ్డి, లోకల్ ఎన్నికల్లో బీసీలకు 50శాతం కేటాయిస్తామని ప్రచారం చేశారని గుర్తు చేస్తూ స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ 50శాతం రిజర్వేషన్ ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

ఆదర్శనగర్ కాలనీలో చోరీ

అచ్చంపేటటౌన్, నవంబర్ 23 : పట్టణంలోని ఆదర్శనగర్ కాలనీలో శుక్రవారం అర్ధరాత్రి తాళం వేసిన ఇంట్లోకి చొరబడి బంగారు అభరణాలు దోచుకెళ్లారు. అచ్చంపేట ఎస్సై రమేశ్ కథనం మేరకు ఆదర్శనగర్ కాలనీలో నివాసముంటున్న పదర ఎంఈవో బుచ్చిబాబు శుక్రవారం తన ఇంటికి తాళం వేసి రాత్రి బంధువుల ఇంటికి వెళ్లగా శనివారం ఉదయం వచ్చి చూసే సరికి దొంగలు పడ్డారని, 7 తులాల గోల్డ్ అపహరించారని తెలిపారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టామని ఎస్సై తెలిపారు.

16 గొర్రెలు చోరీ

ఉప్పునుంతల, నవంబర్ 23 : మండల కేంద్రంలో శుక్రవారం రాత్రి 16 గొర్రెలను దొంగలు అపహరించుకపోయినట్లు ఎస్సై వెంకట్‌రెడ్డి తెలిపారు. మండల కేంద్రానికి చెందిన బత్తుల రేణయ్య తన 80 గొర్రెలను ఇంటి పరిసరాలోని పాకలో ఉంచగా రాత్రి 3 గంటల సమయంలో గుర్తుతెలియని వ్యక్తులు 16 గొర్రెలను అపహరించుకపోయారు. వాటి విలువ రూ.1.40లక్షలు ఉంటుందని బాధితుడు ఫిర్యాదు చేసినట్లు ఎస్సై తెలిపారు. బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

దుందుభీ వాగులో వింత చేపలు

ఉప్పునుంతల, నవంబర్ 23 : ఉప్పునుంతల మండలం కంసానిపల్లి సమీపంలోని దుందుభీ వాగులో వింత చేపలు లభించాయి. శనివారం గ్రామానికి చెందిన చీమర్ల మణిందర్ చేపల వేటకు వెళ్లగా.. వల లో రెండు చేపలు చిక్కాయి. ఒకటి పాము ఆకారంలో ఉన్న మలగ మేను జాతికి చెందిన అరుదైన చేప కాగా.. రెండోది వింత ఆకారంలో ఉన్నది. పలువురు వీటిని ఆసక్తిగా తిలకించారు.

మలగమేను జాతికి చెందిన చేపతో మత్స్యకారుడు
వింత ఆకారంలో ఉన్న చేప

దివ్యాంగుల సమస్యలు పరిష్కరించాలి

అచ్చంపేటటౌన్, నవంబర్ 23 : దివ్యాంగుల సమస్యలను పరిష్కరించాలని దివ్యాంగుల హక్కుల జాతీయ వేదిక జిల్లా అధ్యక్షుడు రాజశేఖర్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు రవి అన్నారు. శనివారం అచ్చంపేట పట్టణంలోని ఎన్‌పీఆర్‌డీ ఇండియా కార్యాలయంలో నియోజకవర్గంలోని ఎనిమిది మండలాల అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు హాజరై దివ్యాంగుల సమస్యలపై చర్చించారు. 2016 చట్టం కఠినంగా అమలు చేయాలని, దివ్యాంగుల పింఛన్ రూ.6 వేలు పెంచాలని, ప్రభుత్వ పథకాలలో 5శాతం వాటా దివ్యాంగులకు చెందేలా కృషి చేయాలని, బ్యాక్‌లాగ్ పోస్టులు భర్తీ చేయాలని వారు డిమాండ్ చేశారు. కార్యక్రమంలో దేవేందర్, శంకర్, బాలీశ్వరయ్య, గట్టు రఘునందన్‌రెడ్డి, రామస్వామి, మల్లేశ్, శంకర్, గణేశ్, ఆంజనేయులు, మున్నీర్, పద్మ, విజయ్, శేఖర్, రాఘవ, మురళి, మహేశ్, లక్ష్మయ్య, విజయ్, ఇసాక్ పాల్గొన్నారు.

తెలంగాణ గెజిటెడ్ ప్రధానోపాధ్యాయుల సంఘం ఎన్నిక

జిల్లా గెజిటెడ్ హెచ్‌ఎంల నూతన కమిటీ

నాగర్‌కర్నూల్ రూరల్, నవంబర్ 23 : తెలంగాణ గెజిటెడ్ ప్రధానోపాధ్యాయుల సంఘం జిల్లా నూతన కార్యవర్గాన్ని శనివారం పట్టణంలోని జిల్లా కోఆపరేటీవ్ భవనంలో ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా సంఘం జిల్లా అధ్యక్షుడిగా ఉప్పునుంతల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాస్‌రెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ప్రధాన కార్యదర్శిగా మార్చాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సీహెచ్ వెంకటరమణ, కోశాధికారిగా వట్టెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు తిరుపతయ్య, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులుగా భాస్కర్‌రెడ్డి, జి.కృష్ణమూర్తిలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. రాష్ట్ర గెజిటెడ్ ప్రధానోపాధ్యాయుల సంఘం నాయకులు చందుప్రకాశ్, సర్దార్, గిరిధర్, తుకారాములు ఎన్నికల అధికారులుగా వ్యవహరించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు మెరుగైన విద్యనందించేందుకు జిల్లాలోని గెజిటెడ్ ప్రధానోపాధ్యాయుల సంఘం కృషి చేస్తుందని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి కృషి చేయాలని కోరారు. సమావేశంలో ఎస్‌టీయూ రాష్ట్ర అధ్యక్షుడు పర్వత్‌రెడ్డి, చంద్రుడు, బాలు, శ్రీనివాస్‌రెడ్డి, శ్రీనివాస్‌మూర్తి, బాలకిషన్, లత, రఘునందన్, భాస్కర్‌రావు, గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

పీఆర్టీయూ జిల్లా గౌరవ అధ్యక్షుడిగా బిచ్యానాయక్

అచ్చంపేట, నవంబర్ 23: పీఆర్టీయూ జిల్లా గౌరవ అధ్యక్షుడిగా బిచ్యానాయక్‌ను ఆ సంఘం సభ్యులు ఎకగ్రీవంగా ఎన్నుకున్నారు. పీఆర్టీయూ జిల్లా కార్యవర్గంలో చర్చించి అందరి అభిప్రాయంతో ఎంపిక చేసినట్లు బిచ్యానాయక్ తెలిపారు. ఉప్పునుంతల మండల కేంద్రంలో ఎల్‌ఎఫ్‌ఎల్ హెచ్‌ఎంగా బిచ్యానాయక్ పనిచేస్తున్నారు. జిల్లాలో ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం తనవంతు కృషిచేస్తానని ఆయన పేర్కొన్నారు.

బిచ్యానాయక్‌కు సన్మానం

ఉప్పునుంతల, నవంబర్ 23 : మండల కేంద్రంలోని బాలికల ప్రాథమిక పాఠశాలలో ప్రధానోపాధ్యాయులుగా పనిచేస్తున్న బిచ్చానాయక్ పీఆర్టీయూ జిల్లా గౌరవ అధ్యక్షుడిగా ఎన్నికయ్యాడు. ఈ సందర్భంగా శనివారం ఉప్పునుంతలలో మండల పీఆర్టీయూ శాఖ ఆధ్వర్యంలో ఆయనను ఘనంగా సన్మానించారు. అనంతరం బిచ్చానాయక్ మాట్లాడుతూ జిల్లా గౌరవ అధ్యక్షుడిగా ఎన్నికయ్యేందుకు సహకరించిన జిల్లా బాధ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు మల్లికార్జున్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు శ్యాంసుందర్‌గౌడ్, అజ్మతుల్లా, నాయకులు రాములునాయక్, నర్సింహారెడ్డి, అమీర్‌పాషా, రామచంద్రారెడ్డి, శ్రీనివాసులు ఉన్నారు.

జిల్లా అధ్యక్షుడిగా రాజగోపాల్

అచ్చంపేటరూరల్, నవంబర్ 23 : ఉపాధ్యాయ సంఘం పీఆర్టీయూ నాగర్‌కర్నూల్ జిల్లా అసోసియోట్ అధ్యక్షుడిగా మండలంలోని మన్నెవారిపల్లికి చెందిన సభవట్ రాజగోపాల్ నియమితులయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద విద్యార్థుల విద్య అభ్యున్నతికి పనిచేస్తానన్నారు. పీఆర్టీయూ బలోపేతానికి కృషి చేస్తానన్నారు. కొల్లాపూర్ నియోజకవర్గం నార్లపూర్ ఆశ్రమ పాఠశాలలో ఉపాధ్యాయులుగా ఆయన పని చేస్తున్నారు.

ఘనంగా ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ జన్మదిన వేడుకలు

పెంట్లవెల్లి : మల్లేశ్వరంలో మెగా హెల్త్ క్యాంప్‌ను ప్రారంభిస్తున్న నాయకులు

కల్వకుర్తి రూరల్, నవంబర్ 23 : కల్వకుర్తి మండలం తర్నికల్‌లో శనివారం జెడ్పీ ఉన్నత పాఠశాలలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు, రిటైర్డ్ ఐపీఎస్ అధికారి ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ జన్మదిన వేడుకలను స్థానిక బీఆర్ఎస్ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్‌కట్ చేసి చిన్నారులకు పంపిణీ చేశారు. కార్యక్రమంలో నాయకులు దేవయ్య, సురేశ్‌గౌడ్, నర్సింహ, పరశురాములు, అభినేశ్, భాను, మహేశ్, అంజి, అజయ్, ఉమేశ్ కుమార్ తదిత రులు పాల్గొన్నారు.

వెల్దండలో..

వెల్దండ, నవంబర్ 23 : మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణలో బీఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ పుట్టిన రోజు వేడుకలను బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్‌కట్ చేసి స్వీట్లు పంచిపెట్టారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ రాంరెడ్డి, నాయకులు నిరంజన్, యాదగిరి, అశోక్, శ్రీను, ఆర్కేగౌడ్, ప్రభాకర్, లింగం, హన్మంతు, జోగయ్య, చంద్రమోహన్‌రెడ్డి, వెంకట్, రవి, శేఖర్, మాజీ సర్పంచ్ అంజయ్య పాల్గొన్నారు.

పెంట్లవెల్లిలో..

పెంట్లవెల్లి, నవంబర్ 23 : మండల కేంద్రంతోపాటు ఆయా గ్రామాల్లో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ జన్మదిన వేడుకలను శనివారం బీఆర్ఎస్ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. మల్లేశ్వరం గ్రామంలో ఆర్ఎస్పీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ నాయకులు మెగా హెల్త్ క్యాంప్‌ను చేపట్టారు. ఈ సందర్భంగా డాక్టర్లు ప్రజలకు వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి మందులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు వెంకటేశ్వర్లు, కొల్లాపూర్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ నరేందర్‌రెడ్డి, నాయకులు శ్రీనివాసులు, డాక్టర్ బ్రహ్మయ్య, నర్సింహ, చిరంజీవి, ఫౌండేషన్ సభ్యులు ప్రకాశ్, విష్ణు తేజ, రామకృష్ణ పాల్గొన్నారు.

కొల్లాపూర్‌లో..

కొల్లాపూర్‌రూరల్, నవంబర్ 23 : మండల కేంద్రంలోని బీఆర్ఎస్ నాయకులు ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ పుట్టిన రోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు పంచారు. కార్యక్రమంలో నాయకుడు శ్రీనివాసులు పాల్గొన్నారు.

వెల్దండలో కేక్‌కట్ చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

పేదలకు మెరుగైన వైద్యం అందించడమే లక్ష్యం

● పీఏసీసీఎస్ చైర్మన్ జూపల్లి భాస్కర్‌రావు

మందులు పంపిణీ చేస్తున్న జూపల్లి భాస్కర్‌రావు

చారకొండ, నవంబర్ 23 : పేదలకు తనవంతుగా ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేసి మెరుగైన వైద్యం అందించేందుకు కృషి చేస్తున్నట్లు బీఆర్ఎస్ నేత, పీఏసీసీఎస్ చైర్మన్ జూపల్లి భాస్కర్‌రావు అన్నారు. శనివారం మండల కేంద్రంలో కేర్ దవాఖాన వైద్య బృందంతో మెగా ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన ప్రజలకు బీపీ, షుగర్, టూడికో, ఈసీజీ తదితర వ్యాధులకు సంబంధించిన పరీక్షలు చేసి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ శిబిరంలో 1500 మంది వరకు వివిధ రకాల వైద్య పరీక్షలు చేసి మందులు అందజేశామని భాస్కర్‌రావు పేర్కొన్నారు. కార్యక్రమంలో చారకొండ పీఏసీసీఎస్ చైర్మన్ గురువయ్యగౌడ్, మాజీ సర్పంచ్ విజేందర్‌గౌడ్, మాజీ జెడ్పీటీసీ వెంకట్‌గౌడ్, పీఏసీసీఎస్ మాజీ చైర్మన్ గజ్జెయాదయ్యగౌడ్, డీసీసీ ఉపాధ్యక్షుడు వెంకటయ్యయాదవ్, నేతలు రవీందర్, బాల్‌రాంగౌడ్, సాయికుమార్, బాలరాజు, లక్ష్మణ్, కమలాకర్‌రావు, సలీం, సిరాజ్, శ్రీపతిరావు, వెంకటయ్యగౌడ్, శేఖర్‌గౌడ్, వైద్యులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

తాడూరులో..

తాడూరు, నవంబర్ 23 : ఎల్వీ ప్రసాద్ దవాఖాన కల్వకుర్తి వారి సహకారంతో హ్యూమన్ వెల్ఫేర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మండలంలోని మేడిపూర్ గ్రామ పంచాయతీ ప్రాంగణంలో శనివారం ఉచిత కంటి వైద్య పరీక్ష శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా 15 మందికి కంటి పరీక్షలు నిర్వహించారు. ఐదుగురుని ఆపరేషన్ కోసం తూడుకుర్తికి పంపారు. కార్యక్రమంలో డాక్టర్ శ్రీదేవి, హ్యూమన్ వెల్ఫేర్ ఫౌండేషన్ ఫౌండర్ శివశంకర్, కోశాధికారి కుర్మయ్య, ప్రజలు పాల్గొన్నారు.

తప్పులు లేకుండా డేటా ఎంట్రీ చేయాలి

● డిప్యూటీ సీఈవో గోపాల్‌నాయక్

డేటా ఎంట్రీని పరిశీలిస్తున్న గోపాల్ నాయక్

అచ్చంపేటరూరల్, నవంబర్ 23 : ఇంటింటి కుటుంబ సర్వేను తప్పులు లేకుండా డేటా ఎంట్రీ చేయాలని నాగర్‌కర్నూల్ జిల్లా డిప్యూటీ సీఈవో గోపాల్ నాయక్ అన్నారు. శనివారం మండల పరిషత్ కార్యాలయాన్ని ఆయన తనిఖీ చేసి డేటా ఎంట్రీని పరిశీలించి సిబ్బందికి సూచనలు చేశారు. డేటా ఎంట్రీ చేసి ఫారాలను స్టోర్ రూంలో భద్రపర్చాలని సూచించారు. కార్యక్రమంలో ఏపీడీ శ్రీనివాసులు, ఎంపీడీవో మధుసూదన్ గౌడ్, తాసీల్దార్ చంద్రశేఖర్, ఎంపీవో వెంకటేశ్వర్లు, కార్యాలయ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు, ఆపరేటర్లు పాల్గొన్నారు.

ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయాలి

కొల్లాపూర్‌రూరల్, నవంబర్ 23 : ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని సామాజిక నాయకుడు చంద్రయ్య అన్నారు. శనివారం మండలంలోని రామాపురం గ్రామ పంచాయతీ వద్ద ప్రభుత్వం అందిస్తున్న వృద్ధాప్య, వితంతువు, దివ్యాంగుల పింఛన్ పంపిణీ కార్యక్రమంలో ఆయన లబ్ధిదారుల మాట్లాడారు. ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ వృద్ధులకు, దివ్యాంగులకు రూ.2వేల నుంచి రూ.4వేలకు, రూ.3వేల నుంచి రూ.6వేల వరకు ఇస్తామని చెప్పిన హామీ అమలు చేయాలని కోరారు. ఎన్నికల హామీ ప్రకారం రూ4వేలు నుంచి రూ.6వేలు పెంచకపోతే పింఛన్‌దారులతో కలిసి ఉద్యమిస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

వరికొయ్యలు తగులపెట్టొద్దు

పెద్దకొత్తపల్లి, నవంబర్ 23 : వరి కొయ్యలను తగలబెట్టడం మూలంగా భూసారం తగ్గిపోతుందని ఏఈవో అనిల్ కుమార్ అన్నారు. శనివారం మండల పరిధిలోని నారాయణపల్లిలో వరి పంటలను పండించే రైతులకు వరి కొయ్యలపై అవగాన కల్పించారు. వరి కొయ్యలను తగలబెట్టడం మూలంగా పర్యావరణ కాలుష్యంతో పాటు పంటల దిగుబడి కూడా క్రమేణ తగ్గుతోందన్నారు. ఎకరానికి 50 కేజీల సింగిల్ సూపర్ ఫాస్ఫేట్, 10 కేజీల యూరియ చల్లి దున్నడంతో వరి కొయ్యలు కుళ్లిపోతయన్నారు. కార్యక్రమంలో నారాయణపల్లి గ్రామస్తులు పాల్గొన్నారు.

విద్యుత్ బిల్లులు చెల్లించాలి

వెల్దండ, నవంబర్ 23 : విద్యుత్ బిల్లులు చెల్లించి సిబ్బందికి సహకరించాలని ఏడీఈ శంకరయ్య అన్నారు. శనివారం మండల కేంద్రంలోని విద్యుత్ ఉపకేంద్రాన్ని ఆయన తనిఖీ చేసి సిబ్బందితో సమావేశమయ్యారు. మండలంలో వినియోగదారులు సరైన సమయంలో విద్యుత్ బిల్లులు చెల్లించి సంస్థకు సహకరించాలని కోరారు. కార్యక్రమంలో ఏఈ సూర్యనాయక్, సిబ్బంది వెంకటేశ్, అంకిత, లక్ష్మణ్, యాదయ్య, బంగారి ఉన్నారు.

సత్యసాయిబాబాకు ప్రత్యేక పూజలు

పాలెం సాయి మందిరంలో పూజలు చేస్తున్న భక్తులు

కోడేరు, నవంబర్ 23 : మండల కేంద్రంతోపాటు రాజాపూర్ గ్రామంలోని సత్యసాయి మందిరాల్లో భగవాన్ శ్రీసత్యసాయి బాబాకు శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. జ్యోతి ప్రజ్వలన, రుద్రహోమం, సాయివ్రతం, ఊరేగింపు, కేక్ కటింగ్, ఉయ్యాల ఉత్సవం, మహామంగళహారతి తదితర కార్యక్రమాలను అర్చకులు, భక్తులు చేపట్టారు. కార్యక్రమంలో సత్యసాయి సేవాసమితి కన్వీనర్ రాఘవేంద్రశర్మ, శ్రీనివాసులు, పర్వత్‌రె